Registered No. HSE/49. [Price : Rs.**2-00** Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

THE ANDHRA PRADESH GAZETTE

PART IV-A EXTRAORDINARY

PUBLISHED BY AUTHORITY

No. 14] AMARAVATI, THURSDAY, 5th MARCH, 2026.

ANDHRA PRADESH BILLS
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 5th March, 2026.

L. A. Bill No. 14 of 2026

A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH MOTOR VEHICLES TAXATION ACT, 1963.

Be It enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventy-Seventh year of the Republic of India as follows:

1. (1) This Act may be called the Andhra Pradesh Motor Vehicles Taxation (Amendment) Act, 2026. Short title and commencement.

(2) It shall be deemed to have come into force with effect on and from the 13th January, 2026.

2. In the Andhra Pradesh Motor Vehicles Taxation Act, 1963 (hereinafter referred to as the Principal Act), after section 3-B, the following new section shall be inserted, namely, - Insertion of section 3-C. Act No.5 of 1963.

"3-C Levy of Road Safety Cess - There shall be levied and collected an additional tax called "Road Safety Cess" by the Licensing Authority, at the time of registration of motor

vehicles liable to pay life tax, at the rates specified in the Tenth Schedule for the purpose of implementation of road safety measures.".

Insertion of new Schedule - Tenth Schedule.

3. In the Principal Act, after the Ninth Schedule, the following new Schedule shall be inserted, namely, -

THE TENTH SCHEDULE

(See Section 3-C)

Sl. No.	Class of Vehicle	Rate of Road Safety Cess
(1)	(2)	(3)
1.	Motor Cycles	10% of the life tax payable
2.	Motor Cars, Motor Cabs	
3.	4 Wheeled Goods Carriages below 3000 Kgs GVW	
4.	Construction equipment vehicles	
5.	Other vehicles for which life tax is applicable	

Repeal and savings of Ordinance No 1 of 2026.

4. (1) The Andhra Pradesh Motor Vehicles Taxation (Amendment) Ordinance, 2026 is hereby repealed.

(2) Notwithstanding such repeal, anything done or any action taken under the said Ordinance shall be deemed to have been done or taken under this Act.

STATEMENT OF OBJECTS AND REASONS

Road safety has emerged as a critical public policy priority. A large number of road accidents, fatalities and injuries occurring in the State are attributable to engineering deficiencies, inadequate enforcement, poor road geometries, and lack of protective structures, insufficient road markings and signage, and absence of systematic road safety interventions.

To address these issues in a sustained manner, there is an urgent need for dedicated financial resources for continuous road maintenance, corrective engineering, black spot improvement and road safety infrastructure.

The reduction of GST on motor vehicles by the Government of India from 28% to 18% has resulted in considerable reduction in the vehicle cost payable by buyers. Hence, levying a nominal cess will not impose any significant financial burden on vehicle owners.

The Government has decided to introduce an additional Tax called as “Road Safety Cess” inserting new Section as Section 3-C in the Andhra Pradesh Motor Vehicles Taxation Act, 1963 and as per the rates prescribed as per the Tenth Schedule of the Andhra Pradesh Motor Vehicles Taxation Act, 1963 for utilising the amount for various road safety measures. The “Road Safety Cess” shall be levied and collected on the motor vehicles liable to pay life tax at the time of registration.

Accordingly, Government have decided to amend the Andhra Pradesh Motor Vehicles Taxation Act, 1963, suitably.

As the Legislature was not then in session, having been prorogued and it was decided to give effect to the above decision immediately, the Andhra Pradesh Motor Vehicles Taxation (Amendment) Ordinance, 2026

(Ordinance No.I of 2026) was promulgated by the Governor on the 12th January, 2026.

This Bill seeks to replace the said Ordinance and to give effect to the above decisions.

MANDIPALLI RAMPRASAD REDDY
MINISTER FOR TRANSPORT, YOUTH & SPORTS

Financial Memorandum

The Proposals include:

1. Introduction of "Road Safety Cess" at the rate of 10% of Life Tax on motor vehicles which are liable to pay life tax duly amending the Andhra Pradesh Motor Vehicles Taxation Act, 1963 by inserting a new Section 3-C and by adding the Tenth Schedule after the Ninth Schedule in AP MVT Act 1963;

2. To utilize the money exclusively for improvement of Roads, to undertake critical road safety interventions and reduce road accidents and fatalities.

3. **Fiscal Impact and Revenue Realisation is as follows:**

   a. The State registers approximately 73,000 new vehicles per month and 8.7 lakhs new vehicles per year on which life tax is paid.

   b. With the levy of 10% Road Safety Cess, the anticipated revenue is:

      i. Monthly Realisation: Rs.22.5 Crores

      ii. Annual Realisation: Rs. 270 Crores

4. There will not be any burden on the exchequer of the Government due to the above amendments in Andhra Pradesh Motor Vehicles Taxation Act, 1963.

MANDIPALLI RAMPRASAD REDDY
MINISTER FOR TRANSPORT, YOUTH & SPORTS

MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.

The Andhra Pradesh Motor Vehicles Taxation (Amendment) Bill, 2026, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under Article 200 of the Constitution of India.

MANDIPALLI RAMPRASAD REDDY
MINISTER FOR TRANSPORT, YOUTH & SPORTS

PRASANNA KUMAR SURYADEVARA
Secretary-General to Legislature.

ఆంధ్రప్రదేశ్ బిల్లులు

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2026, మార్చి నెల, 5వ తేదీన ప్రవేశపెట్టబడినది.

2026లోని 14వ శాసనసభ బిల్లు

ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల పన్ను విధింపు చట్టము, 1963ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.

భారత ప్రజారాజ్యపు డెబ్భై ఏడవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి ఈ క్రింది విధముగా శాసనము చేసినది:-

సంగ్రహనామము మరియు ప్రారంభము.

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల పన్ను విధింపు (సవరణ) చట్టము, 2026 అని పేర్కొనవచ్చును.

(2) ఇది, 2026 జనవరి 13న మరియు అప్పటి నుండి అమలులోనికి వచ్చినట్లు భావించబడవలెను.

3-సీ అను కొత్త పరిచ్ఛేదమును చొప్పించుట. 1963లోని 5వ చట్టము.

2. ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల పన్ను విధింపు చట్టము, 1963 (ఇందు ఇకమీదట ప్రధాన చట్టమని పేర్కొనబడు)లోని 3-బీ పరిచ్ఛేదము తరువాత ఈ క్రింది కొత్త పరిచ్ఛేదమును చొప్పించవలెను, అదేదనగా,-

"3-సీ రహదారి భద్రతా సెస్సు విధింపు - రిజిస్ట్రేషన్ సమయంలో జీవితకాల పన్ను చెల్లించవలసిన మోటారు వాహనములు, రహదారి భద్రతా చర్యల అమలు కొరకు పదవ అనుసూచిలో పేర్కొన్న రేట్ల ప్రకారం, లైసెన్సింగ్ ప్రాధికార సంస్థ ద్వారా "రహదారి భద్రతా సెస్సు" అని పిలువబడు అదనపు పన్ను విధింపబడవలెను మరియు వసూలు చేయబడవలెను.".

కొత్త అనుసూచిని చొప్పించుట - పదవ అనుసూచి.

3. ప్రధాన చట్టములోని తొమ్మిదవ అనుసూచి తరువాత, ఈ క్రింది కొత్త అనుసూచిని చొప్పించవలెను, అదేదనగా,-

పదవ అనుసూచి		
(3-సీ పరిచ్ఛేదమును చూడుము)		
వరుస సంఖ్య	వాహన తరగతి	రహదారి భద్రతా సెస్సు రేటు
(1)	(2)	(3)
1	మోటారు సైకిళ్ళు	చెల్లించవలసిన జీవితకాల పన్నులో 10 శాతము
2	మోటారు కార్లు, మోటారు క్యాబ్‌లు	
3	3000 కిలోల జివిడబ్ల్యు కన్నా తక్కువ గల 4-చక్రాల సరుకుల రవాణా వాహనములు	
4	నిర్మాణ సామాగ్రి వాహనములు	
5	జీవిత కాల పన్ను వర్తించే ఇతర వాహనములు	

2026లోని 1వ అధ్యాదేశము రద్దు మరియు మినహాయింపులు.

4. (1) ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల పన్ను విధింపు (సవరణ) అధ్యాదేశము, 2026 ఇందుమూలముగా రద్దు చేయబడినది.

(2) అట్టి రద్దుతో సంబంధం లేకుండా, సదరు అధ్యాదేశము క్రింద చేసిన లేదా తీసుకున్న ఏదేని చర్య ఈ చట్టము క్రింద చేసిన లేదా తీసుకున్నదిగా భావించబడవలెను.

ఉద్దేశాలు – కారణాలు

రహదారి భద్రత కీలకమైన ప్రజా విధాస ప్రాధాన్యతగా ఉద్భవించినది. రాష్ట్రములో ఇంజనీరింగ్ లోపాలు, తగినంత అమలు లేకపోవడం, పేలవమైన రహదారి జియోమెట్రిక్స్ మరియు రక్షణ నిర్మాణాల కొరత, రహదారి గుర్తులు మరియు సంకేతాలు తగినంత లేకపోవడం మరియు క్రమబద్ధమైన రహదారి భద్రతా జోక్యాలు లేకపోవడం వలన పెద్ద సంఖ్యలో జరుగుతున్న రహదారి ప్రమాదాలు, మరణాలు మరియు గాయాలు సంభవిస్తున్నాయి.

ఈ సమస్యలను స్థిరమైన రీతిలో పరిష్కరించుటకు, నిరంతర రహదారి నిర్వహణ, ఇంజనీరింగ్ దిద్దుబాటు, బ్లాక్ స్పాట్ మెరుగుదల మరియు రహదారి భద్రతా మౌలిక సదుపాయముల కొరకు ఆర్థిక వనరుల అత్యవసర అవసరము ఉన్నది.

భారత ప్రభుత్వము మోటారు వాహనములపై జియస్‌టిని 28 శాతము నుండి 18 శాతమునకు తగ్గించడం వలన కొనుగోలుదారులు చెల్లించవలసిన వాహన ధర గణనీయంగా తగ్గింది. అందుచేత నామమాత్రపు సెస్సు విధించడం వలన వాహన యజమానులపై ఎటువంటి అధిక ఆర్థిక భారము విధింపబడదు.

ప్రభుత్వము ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల పన్ను విధింపు చట్టము, 1963లోని 3-సీ పరిచ్ఛేదముగా కొత్త పరిచ్ఛేదమును చొప్పించుట ద్వారా "రహదారి భద్రతా సెస్సు" అని పిలువబడు అదనపు పన్నును ప్రవేశపెట్టాలని నిర్ణయించినది మరియు ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల పన్ను విధింపు చట్టము, 1963 యొక్క పదవ అనుసూచి ప్రకారము విహితపరచిన రేట్ల ప్రకారము వివిధ రహదారి భద్రతా చర్యల కొరకు ఆ మొత్తమును వినియోగించవలెను. రిజిస్ట్రేషను సమయములో జీవితకాల పన్ను చెల్లించవలసిన మోటారు వాహనాలపై "రహదారి భద్రతా సెస్సు" విధించబడవలెను మరియు వసూలు చేయబడవలెను.

తదనుసారముగా, ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల పన్ను విధింపు చట్టము, 1963ను తగిన విధంగా సవరించుటకు ప్రభుత్వము నిర్ణయించినది.

శాసనమండలి ప్రోరోగ్ చేయబడి అప్పుడు సమావేశములో లేనందున మరియు పై నిర్ణయము తక్షణమే అమలు చేయాలని నిర్ణయించి, గవర్నరు ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల పన్ను విధింపు (సవరణ) అధ్యాదేశము, 2026 (2026లోని 1వ అధ్యాదేశము)ను 2026 జనవరి 12వ తేదీన జారీ చేశారు.

ఈ బిల్లు సదరు అధ్యాదేశము స్థానే ప్రవేశపెట్టబడి పై నిర్ణయాలను అమలు చేయుటకు ఉద్దేశిస్తున్నది.

మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి
రవాణా, యువజన మరియు
క్రీడల శాఖ మంత్రి.

ఆర్థిక వివరణ

ఈ క్రిందివి ప్రతిపాదనలో చేరివున్నాయి:

1. ఏపిఎమ్‌విటి చట్టము, 1963లో 3-సీ అను కొత్త పరిచ్ఛేదమును చొప్పించుట ద్వారా మరియు తొమ్మిదవ అనుసూచి తరువాత పదవ అనుసూచిని చేర్చుట ద్వారా ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల పన్ను విధింపు చట్టము, 1963ను తగురీతిగా సవరిస్తూ జీవితకాలపు పన్ను చెల్లింపును విధించదగు మోటారు వాహనాలపై జీవితకాలపు పన్నులో 10% రేటు చొప్పున "రహదారి భద్రతా సెస్సు" ప్రవేశపెట్టుట;

2. ఈ ద్రవ్యమును రహదారులు మెరుగుపరచడానికి, దెబ్బతిన్న రహదారి భద్రతా పనులను చేపట్టడానికి మరియు రహదారి ప్రమాదాలు మరియు మరణాలను తగ్గించడానికి మాత్రమే వినియోగించవలెను.

3. **ఆర్థిక ప్రభావము మరియు ఆదాయ రాబడి ఈ క్రింది విధంగా ఉంది:**

ఎ. రాష్ట్రంలో నెలకు దాదాపు 73,000ల కొత్త వాహనాలు రిజిస్టర్ అవుతున్నాయి మరియు సంవత్సరానికి 8.7లక్షల కొత్త వాహనాలు జీవితకాలపు పన్నును చెల్లిస్తున్నాయి.

బి. 10% రహదారి భద్రతా సెస్ విధింపుతో అంచనా వేయబడిన ఆదాయము:

i. నెలవారీ రాబడి : రూ. 22.5 కోట్లు

ii. వార్షిక రాబడి : రూ. 270 కోట్లు

4. ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల పన్ను విధింపు చట్టము, 1963లో పై సవరణల వలన ప్రభుత్వ ఖజానాపై ఎటువంటి భారము ఉండదు.

మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి
రవాణా, యువజన మరియు
క్రీడల శాఖ మంత్రి.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.

ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల పన్ను విధింపు (సవరణ) బిల్లు, 2026ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి
రవాణా, యువజన మరియు
క్రీడల శాఖ మంత్రి.

ప్రసన్న కుమార్ సూర్యదేవర
ప్రధాన కార్యదర్శి, శాసన వ్యవస్థ.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.